



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు 11


# ప్రభుత్వ భూమి కబ్జా..!



కందాడలో దున్నిన ప్రభుత్వ భూమి ఇదే

- ఆక్రమించిన భూమి విలువ సుమారు రూ. 2 కోట్లు
- ప్రభుత్వ భూమిని కాపాడాలని సునీల్‌చారి ఆర్డీవోకు వినతి
- స్పందించిన చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, వెంటనే తహసీల్దార్‌కు ఫోన్..
- బోర్డు పాతించి, భూమి చుట్టూ కంచె వేయాలని ఆదేశం

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) :

ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. గత ఆరు నెలల క్రితం సుమారు ఎకరం ప్రభుత్వ భూమిని ఓ రియల్టర్ ఆక్రమించుకోగా.. ప్రతిక్రల్లో కథనాలు రావడంతో రెవెన్యూ అధికారులు స్పందించారు. భూమిని స్వాధీనం చేసుకున్నారు. కానీ.. భూమి చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా బోర్డు పాతడం మరిచారు. దీంతో ఆ రియల్టర్ మళ్లీ ఆ భూమిపై కన్నేశాడు. రూ. 2 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని దున్ని చదును చేశాడు.

ప్రభుత్వ భూమి కబ్జాకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. చేవెళ్ల మండలం కందాడ గ్రామం. ఈ గ్రామం ఇటీవలే చేవెళ్ల మున్సిపాలిటీలో విలీనం చేశారు. దీంతో గ్రామంలోని భూములకు రెక్కలొచ్చాయి. ఎకరం పొలం ఏరియాను బట్టి రూ.2-4 కోట్లు పలుకుతుంది. కందాడ గ్రామంలోని సర్వేనెంబర్ 779లో ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమికి అనుకుని పట్టా భూములు ఉన్నాయి. పట్టా భూముల్లో వెంచర్లు వెలిశాయి. గ్రామానికి చెందిన రియల్టర్‌కు ప్రభుత్వ భూమికి (సర్వేనెంబర్779) ఆనుకుని పట్టా పొలం (సర్వేనెంబర్ 467) ఉంది. మిగతా 2లో

## ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు తప్పవు : ఆర్డీవో చంద్రకళ

ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు తప్పవని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ హెచ్చరించారు. కందాడ గ్రామంలోని సర్వేనెంబర్ 779లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే కాపాడాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. తక్షణమే గ్రామానికి వెళ్లి భూమి చుట్టూ పెన్సింగ్ వేయాలని, ప్రభుత్వ భూమి అని తెలిపే విధంగా బోర్డు పాతించాలని ఆదేశించారు.



ఆర్డీవో చంద్రకళకు ఫిర్యాదు చేస్తున్న సునీల్ చారి

### యంనంపేట్‌లో

# కాల్పుల కలకలం...

**సంఘటన స్థలాన్ని సందర్శించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) : పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యంనంపేట్ కిటీస్టీల్ సమీపంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకున్న కాల్పుల ఘటనతో ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. పోలీసుల సమాచారం ప్రకారం గోరక్షక సభ్యుడు ప్రశాంత్ సింగ్ సోను పశువుల అక్రమ రవాణాపై బీజేపీ నాయకులకు సమాచారం అందిస్తున్నాడనే కారణంతో బహదూర్‌పూర్‌కు చెందిన ఇబ్రాహీం అనే వ్యక్తి వివరణ పేరుతో సోనును యంనంపేట్‌లోని శ్రీ రంగనాయక స్వామి ఆలయం వెనుక ఉన్న వెంచర్‌కు పిలిపించుకున్నాడు. అక్కడ చర్చల నడుమ ఇబ్రాహీం అతనిపై కాల్పులు జరిపి పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన సోను రోడ్డు మీదకు వచ్చి కుప్పకూలగా, సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సోను సింగ్ ను నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సోను సింగ్ ఆరోగ్య పరిస్థితి కొంచెం మెరుగ్గా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సంఘటన స్థలాన్ని సందర్శించి సీఐ రాజు నుంచి వివరాలు తెలుసుకున్నారు. పరారీలో ఉన్న ఇబ్రాహీం అనే వ్యక్తి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కాల్పులు జరిగిన చోట భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.



# పత్తులు ... ఒత్తులే...

- చేతికి వచ్చిన పత్తి పంటలు చేను పాలు
- లక్షల్లో పెట్టుబడులు - దిగుబడి రాక లబొదిబో మంటున్న రైతన్నలు - ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి రైతుల వినతి



5లో

గోపాల్‌పూర్ గ్రామంలో భారీ వర్షాలకు పాడై పత్తి పంట

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 22):

## "తెలంగాణ రైజింగ్ - 2047 "
## సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి..

**- ఈనెల 25తో ముగియనున్న సర్వే - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22): తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని మిగతా 2లో




# నెక్నాంపూర్‌లో ప్రజాభిప్రాయ సేకరణ...



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22): బిఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్‌లోని నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా నెక్నాంపూర్ పరిధిలోని గోల్కొండ హిల్స్ కాలనీ, గోల్డెన్ వ్యూ కాలనీ ప్రాంత నివాసుల అభ్యర్థన మేరకు పలు సమస్యలపై పర్యటించడం జరిగిందని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ అప్రూవడ్ లే అవుట్ ద్వారా వెలసిన గోల్కొండ హిల్స్ కాలనీ వాస్తవ్యులు కొన్ని సంవత్సరాలుగా నీటి ఎద్దడితో భాధపడుతూ పలు మార్లు అధికారులను క లవడం జరిగింది. గోల్కొండ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున బిఆర్ఎస్‌నాయకులు గత జులై నెలలో వ్రాత పూర్వక వినతి ఇవ్వడం జరిగిందన్నారు. ఎత్తైన ప్రదేశంలో రిజర్వాయర్ కట్టిన యడల చుట్టు 2,3 కిలోమీటర్ల వరకు గురుత్వాకర్షణ శక్తి ద్వారా నీటిని విడుదల చేయవచ్చని కాని రిజర్వాయర్‌ని కట్టడానికి అధికారులు ముందు చూపు లేదని అన్నారు. అలాగే పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగతిన పూర్తి చేసుకోవాలి : ఎంపీడీవో కుసుమ మాధురి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22 ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ను లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో కుసుమ మాధురి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్లు మండలానికి 325 ఇండ్లను మంజూరు చేయించారని ఇందులో 38 మందికి భూమి లేకపోవడంతో పాటు, వివిధ కారణాల వల్ల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల అభీష్టం మేరకు రద్దు చేయడం జరిగిందని తెలిపారు. రద్దుచేసిన ఇండ్ల స్థానంలో కమిటీ సభ్యుల సూచన మేరకు 38 మందిని కొత్తగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా అధికారులకు జాబితాను అందజేసినట్లు ఆమె వివరించారు. మండలంలో 82% లబ్ధిదారులు రూఫ్ లెవెల్ వరకు ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోగా,100% నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు తెలిపారు. ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులకు ఇందిరా క్రాంతి పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు లక్ష నుండి, లక్ష యాభై వేల వరకు రుణాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఐకెపి ఏపిఎం నీరజ ను ఆదేశించినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులతో కలిసి మండలంలోని చింతలపల్లి, మంగళపల్లి గ్రామాలలో ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి త్వరగ తిన పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వినోద, ఏపీవో మాధవ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మల్లేష్, పవన్, ఫీల్డ్ అసిస్టెంట్స్ వినోద్, రమేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## "తెలంగాణ రైజింగ్ - 2047 "

### సిటిజన్ సర్వేలో అందరూ పాల్గొనాలి..

తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

## ఫ్యానుకు ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య...



శంకర్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) తన ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకరపల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మండలంలోని ఎలివేర్తి గ్రామానికి చెందిన శివకుమార్ (22), డ్రైవర్ పని చేసుకుంటూ తన కుటుంబంతో శంకర్పల్లిలో నివాసం ఉంటున్నాడు. శివకుమార్ కు మూడు సంవత్సరాల క్రితం కొజ్జగూడెం గ్రామానికి చెందిన శిరీష తో వివాహం అయింది. కాగా 15 నెలల క్రితం శిరీష గర్భం దాల్చడంతో ఆమె తల్లి గారైన కొజ్జగూడెం గ్రామానికి వెళ్ళింది. కాగా శివకుమార్ అప్పటినుండి తన సొంత గ్రామమైన ఎలివర్తిలో తన తల్లిదండ్రులతో ఉంటూ తన పని చేసుకునేవాడు. ఒక సంవత్సరం క్రితం వీరికి పాప జన్మించింది. శివ కుమార్ తన భార్య శిరీషను తన ఇంటికి తీసుకురావడానికి పలుమార్లు తన అత్తగారింటికి వెళ్ళగా, శిరీష రాకపోవడంతో తీవ్రమన స్థాపానికి గురయ్యాడు. మంగళవారం రోజున శివకుమార్ ఎలివర్తి లోని తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన కుమారుడు తలుపులు వేసుకున్నది గమనించిన తల్లి విజయలక్ష్మిఅనుమానంతో చుట్టుపక్కల వారిని పిలవగా, వారు తలుపులు బద్దలు కొట్టి చూడగా, ఫ్యానుకు ఉరి వేసుకున్న శివకుమార్ ను శంకర్పల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడినుండి సంగారెడ్డి ఆసుపత్రికి తరలించగా అప్పటికే శివకుమార్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

### త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి: మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22): జల్ పల్లి పురపాలికలో ఉన్న ప్రతి వార్డులో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ బి.వెంకట్రామ్ హెచ్ఎమ్ డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో హెచ్ ఎం డబ్లు ఎస్ అధికారులు డిజీఎం శ్రీనివాస్ తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. మిషన్ భగీరథ పథకంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఇప్పటికే పైపు లైన్ నిర్మాణ పనులు పూర్తి చేయటం జరిగిందన్నారు.గతంలోత్రాగునీటి సమస్య అధికంగా ఉండేదని, ప్రస్తుతం ఆ సమస్యలేదన్నారు.హెచ్ ఎం డబ్ల్యుఎస్ అధికారులు ప్రజలకు సకాలంలో తాగునీటి సరఫరా చేయాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ అయేషా,మేనేజర్ యాదగిరి, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జా..!

**మొదటిపేజీ తరువాయి...** ఇక్కడ ఎకరం భూమి సుమారు రూ. 2–3 కోట్లు పలుకుతుంది. రియల్టర్ తనకు ఉన్న పట్టా భూమికి అనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దున్నేశాడు. ఈ విషయాన్ని గత ఆరు నెలల క్రితం గ్రామస్తులు చేవెళ్ల ఆర్డీవో, తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అప్పట్లో రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకుని ప్రభుత్వ భూమిని రియల్టర్ నుంచి స్వాధీనం చేసుకున్నారు. కానీ.. భూమి చుట్టూ కంచె వేయడం, అందులో బోర్డు పాతడం మరిచారు. కొన్ని నెలలు గడవడంతో ఆ రియల్టర్ తిరిగి ప్రభుత్వ భూమిని దున్ని చదును చేశాడు. విలువైన భూమిని ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ కోరుతున్నారు.

ఆర్డీవోకు ఫిర్యాదు..రూ.2 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామానికి చెందిన సునీల్ చారి బుధవారం చేవెళ్ల ఆర్డీవోకు ఫిర్యాదు చేశాడు. గ్రామంలోని సర్వేనెంబర్ 779లో ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమికి ఆనుకుని గ్రామానికి చెందిన కుర్వ మల్లేష్‌కు పట్టా భూమి ఉందని తెలిపాడు. సుమారు ఎకరం భూమిని ఆక్రమించి చదును చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయాన్ని మే 12వ తేదిన తహసీల్దారుకు ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు. తహసీల్దారు చెప్పినా వినకుండా కుర్వ మల్లేష్ తిరిగి కబ్జాకు పాల్పడుతున్నట్లు, ప్రభుత్వ భూమిని కాపాడాలని అతను ఆర్డీవోను కోరారు.

## షేక్‌పేటలో బిఆర్ఎస్ ప్రచారం...



మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్‌నాయకులు బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌ని గెలపించాలని షేక్‌పేట డివిజన్ బూత్ నెంబర్ 24,26, 29లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జిషాన్, జమీల్, రమేష్, సంపత్, శ్రీకాంత్, భానుచందర్, అశోక్ తిరుపతి , బిందూ అనూష, అంజలి, ఆరిఫ్ మహమ్మద్, సుమనలిని, రేఖ, దేవి ప్రియ, రాములు, కృష్ణా యాదగిరిలతో పాటు సినియర్ నాయకులు కుంభగళ్ల ధనరాజ్, అందె లక్ష్మణ్‌రావు, గోరుకంటి విఠల్, వెంకటేష్, శ్రీనివాస్, ఆర్. పరమేశ్వర్, జె.అశోక్‌కుమార్, మూర్తి, యాదగిరి, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మార్కెట్ పరిధిలో నౌ పత్తి మిల్లులలో కొనుగోలు కేంద్రాలను ఎంపిక





జిల్లేడు– చౌదరి గూడ: మేజర్ న్యూస్:( అక్టోబర్:22): షాద్ నగర్ మార్కెట్ పరిధిలో ఈ నెల 24 న ప్రారంభం కానుంది అని షాద్ నగర్ మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి తెలిపారు. సి సి ఐ వారి పత్తి కొనుగోలు కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీనివాస కాటన్ ఇండస్ట్రీస్, వనం పల్లి చౌదరి గూడెం మండల ము,

సూపర్ కాటన్ జిన్నింగ్, ప్రెసింగ్, వనం పల్లి లాల్పహా డు, రాఘవేంద్ర కాటన్ కార్పొరేషన్, డొడియా అగ్రో ఇండస్ట్రీస్, గౌరవ్ ఇండస్ట్రీస్ సోలిపూర్, తిరుమల ట్రేడింగ్, నందిగామా, హరి హరా జిన్నింగ్ ప్రెసింగ్. నందిగామ, తుల్జాభవాని కటెక్స్ నందిగామ, శ్యామ్ కటెక్స్. ఏలికట్ల, ఆయా గ్రామాల ప్రజలు అందుబాటులో ఉన్న మిల్లులకు సి సి ఐ కేంద్రాలకు తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. పత్తి అమ్మకాల వివరాలు ఇలా ఉన్నాయి. మీకు ఎన్ని క్వింటాళ్ల పత్తిని అమ్మడానికి అర్హత ఉందో తెలుసుకోవచ్చును, 2. ఏ ఏ మిల్లుల వద్ద పత్తి అమ్మడానికి ఎంతకాలం ఉంటుందో తెలుసుకోవచ్చు ను 3 పత్తి అమ్మకాల వివరాలు తెలుసుకోవచ్చు,4. తక్పట్టి వివరాలు తెలుసుకోవచ్చు, రైతులకు చెల్లింపు వివరాలను తెలుసుకోవచ్చును, 5. ఏదైనా సమస్య ఉన్నచో పిర్యాదు చేయవచ్చును, రైతులకు ముఖ్య గమనిక:- పత్తికి ప్రతి క్వింటాలు కు ప్రభుత్వ మద్దతు ధర 8110/. కలదు. పత్తిలో తేమ శాతం 8. ఉంటే 8110/. రూపాయలు చెల్లిస్తారు. లేక తేమ శాతం పెరిగి నచో కనీస మద్దతు ధర తగ్గుతుంది అని ఆయన తెలిపారు. మొత్తం మీద ఒక్కొక్క శాతం పెరిగితే 100. రూపాయల చొప్పున ధర తగ్గుతుంది అని ఆయన అన్నారు. ఒక వేళ 12. శాతం కంటే ఎక్కువ శాతం వస్తె సి సి ఐ వారు పత్తి కొనుగోలు చేయరు అని ఆయన అన్నారు. కావున రైతులు తమపత్తిని బాగా ఆరబెట్టి 8. శాతం వచ్చేటట్టు చూసి మిల్లులకు తీసుకురావాలని ఆయన కోరారు. రైతులు పత్తిని అమ్మడానికి ముందు కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవలెను. అంటే మీ యొక్క ఫోన్లో ప్లే స్టోర్ నుండి దవున్లోడ్ చేసుకోవాలి. స్లాట్ బుకింగ్ కొరకు కాపాస్ కిసాన్ యాప్ ను ఓపెన్ చేయగానే మీయొక్క మొబైల్ నెంబరు ను నమోదు చేయండి అని అడుగుతుంది. వ్యవసాయ శాఖ వారి క్రాప్ బుకింగ్ లో అనుసంధానం కాబడిన రైతు యొక్క ఫోన్ నెంబర్ ను నమోదు చేయగానే మెసేజ్ ద్వారా ఫోన్ కు ఓ టి పి వస్తుంది. ఓ టీ పి నీ నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకొనవలేనని ఆయన తెలిపారు. మిరు పత్తిని అమ్మడానికి వెళ్ళే మిల్లు పేరును ఎంచుకొని పత్తి పరిమాణం, తేది మరియు సమయం ఎన్నుకొని సబ్మిట్ చేయాలని ఆయన సూచించారు. మీమీ యొక్క డబ్బులను మిరు ఇచ్చిన బ్యాంక్ అకౌంట్ లో కి జమచేస్తరని ఆయన తెలిపారు.

### పార్టీలకు అతీతంగా ఐక్యతను చాటుకుందాం - కొండపురం శ్రీశైలం



యాచారం, మేజర్ న్యూస్ ( అక్టోబర్ 21): 42 శాతం రిజర్వేషన్ పై పార్టీలకు అతీతంగా బీసీ లు ఏకం అవ్వాలని, నేటి తమ ఐక్యత భవిష్యత్ తరాలకు బాటలు వేస్తుందని నందివనపర్తి గ్రామ బీసీ నాయకుడు కొండపురం శ్రీశైలం అన్నారు. బుధవారం రోజు నందివనపర్తి గ్రామంలో మేజర్ న్యూస్ తో శ్రీశైలం మాట్లాడుతూ...చట్ట సభల్లో తమ ఉనికి నిరూపించుకోవడానికి అవకాశాలను అందిపుచ్చుకోవాలని, చీమల వలె ఏకం అయ్యి, పెద్ద పుట్టను ఏర్పాటు చేసుకునే విధంగా బీ సీ ల దండు ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాల కోసం నేడు తాము ఒకటై తమ హక్కులు సాధించుకోవాలని పేర్కొన్నారు. ఇప్పుడు తమ ముందున్న లక్ష్యం 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక ఎన్నికలు జరిగేలా ఉద్యమించాలని, పార్టీలకు అతీతంగా బీసీ సోదరులు ముందుకు నడవాలన్నారు.

# రైతు వేదనకు స్పందన ఎక్కడ..?

- గత రైతు భరోసా అందరికీ పూర్తి కాలేదు
- పొలాల్లో ప్రమాదకర విద్యుత్ వైర్లు
- తరుగు పేరిట రైతుల దోపిడీని అరికట్టండి!
- జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంపై రైతు సమాఖ్య అధ్యక్షుడు ముద్దం సంజీవ రెడ్డి ఆగ్రహం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 22):**
మేడ్చల్ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జిల్లా యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తోందని జిల్లా రైతు సమాఖ్య తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో జరిగిన రైతు సమాఖ్య సమావేశంలో రైతుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా విలేకరులతో, జిల్లా రైతు సమాఖ్య అధ్యక్షుడు ముద్దం సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి జగన్నాథం, ఉపాధ్యక్షులు సింగం ఆంజనేయులు, కోశాధికారి సింగిశెట్టి ఆంజనేయులు మాట్లాడుతూ,.. "రైతుల వేదనను అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

గత యాసంగి సీజన్‌లో సన్న వడ్ల సేకరణ సమయంలో ప్రభుత్వం క్వింటాలుకు అదనంగా రూ.500 చెల్లిస్తామని హామీ ఇచ్చిందని వారు గుర్తు చేశారు. కానీ ఆ బోనస్ రైతుల ఖాతాల్లో ఇప్పటికీ జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. రైతులు విశ్వాసంతో ధాన్యం విక్రయించారు. ఈసారి అయినా బోనస్ తప్పనిసరిగా రైతుల ఖాతాల్లో చేరేలా జిల్లా అధికారులు కృషి చేయాలి" అని ముద్దం సంజీవ రెడ్డి స్పష్టం చేశారు.

రైతు భరోసా మరియు రుణమాఫీ అమలులో జిల్లాలో గందరగోళం కొనసాగుతోందని నాయకులు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో గత రైతు భరోసా లో మొత్తం 49,725 మంది రైతుల లబ్ధిదారులుగా నమోదు కాగా, 30 వేల మందికే నిధులు జమయ్యాయి. మిగిలిన దాదాపు 20 వేల మంది రైతులు రైతు భరోసా అంద లేదు, అలాగే రుణమాఫీ ప్రయోజనాలు కూడా అందరికీ అందలేదని వారు వివరించారు. "సొసైటీ బ్యాంకులు రైతుల రుణమాఫీ వివరాలను సరిగా పంపకపోవడం వలన అనేక మంది రైతులు లబ్ధి కోల్పోయారు. ఒక్క ఘట్కేసర్ మండలంలోనే ఎంతో మంది రైతులు నష్టపోయారు. తప్పుడు లెక్కలు పంపిన సొసైటీలపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నాం" అని ప్రధాన కార్యదర్శి బండి జగన్నాథం అన్నారు.

భూభారతి చట్టం కింద నిర్వహించిన రెవెన్యూ సదస్సులు కేవలం పద్ధతి కోసం మాత్రమే జరిగాయని రైతు నాయకులు విమర్శించారు. "రైతులు



సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించకుండానే తిరస్కరించడం సరైంది కాదు. ప్రభుత్వం రైతుల సూచనలను స్వీకరించి భూభారతి చట్టంలో అవసరమైన సవరణలు చేయాలి" అని సింగం ఆంజనేయులు, సింగిశెట్టి ఆంజనేయులు పేర్కొన్నారు.

జిల్లాలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా వైర్లు కిందకు వంగిపడి పొలాల్లో పని చేసే రైతుల ప్రాణాలకు ప్రమాదం కలుగుతోందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. "కొంతమంది రైతులు షాక్ తగిలి ప్రాణాలు కోల్పోయారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని వైర్లను సవరించాలి" అని ముద్దం సంజీవ రెడ్డి, ఆంజనేయులు డిమాండ్ చేశారు.

గత సీజన్ లలో ధాన్యం సేకరణ కేంద్రాల్లో తరుగు పేరిట రైతులను మోసం చేస్తున్నారని రైతు సమాఖ్య మండిపడింది. "వంద కిలోల ధాన్యానికి ఎనిమిది కిలోల తరుగును పేరిట తగ్గిస్తున్నారు. రైతుల చెమటోడ్చిన ధాన్యాన్ని ఇలా దోచుకోవడం దారుణం. జిల్లా అధికారులు ఈ సీజన్ లో ఈ దందాను తక్షణం అరికట్టాలి" అని నాయకులు స్పష్టం చేశారు.

ప్రజావాణి ద్వారా పలు సార్లు రైతుల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి పరిష్కారం కనిపించడం లేదు. మరోసారి జిల్లా కలెక్టర్‌ను కలసి రైతుల వేదనను వివరించబోతున్నాం. అయినా స్పందించకపోతే జిల్లావ్యాప్తంగా రైతుల ఆందోళనలు తప్పవు" అని ముద్దం సంజీవ రెడ్డి అన్నారు.

ఈ సమావేశంలో ఆర్టికల్చరల్ అధికారి శ్రీధర్, వ్యవసాయ అధికారి శిరీష, జిల్లా రైతు సమాఖ్య కమిటీ ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, రాం రతన్, శ్రీకాంత్ రెడ్డి, బాల్ నర్సింహా, కంఠం జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జడ్పీటీసీ స్వరూప మల్లేశం గృహ ప్రవేశంలో పాల్గొన్న
# స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని సన్మానం చేస్తున్న మాజీ జడ్పీటీసీ స్వరూప మల్లేశం

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 22):** పెద్దేముల్ మండల నర్సపూర్ గ్రామంలో బుధవారం మాజీ జడ్పీటీసీ ఉప్పరి స్వరూప – మల్లేశ్ నూతన గృహ ప్రవేశంలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, ,తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాల్‌రెడ్డి, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, డీసీఎంఎస్ డైరక్టర్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువనాయకులు రుద్రారం మైపాల్‌రెడ్డి, మంబాపూర్ శ్రీనివాస్‌రెడ్డి, మారేపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు కోమ్ము గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్ ,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు డివై. చిన్న నర్సిములు, జిల్లా మహిళ సంఘం మాజీ అధ్యక్షురాలు శోభరాణి, మైనార్టీ నాయకులు రియాజ్, పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షుడు పెద్ద నర్సిములు, వివిధ గ్రామాల నాయకులు శంకరప్ప, ఇందూరు మహేష్, శంకర్, ప్రకాశం, కమాల్‌రెడ్డి, మైపూస్, బోల్లం బిచ్చిరెడ్డి, నాగులపల్లి శేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గాజీపూర్‌లో అనుమానాస్పదస్థితిలో వృద్ధురాలు మృతి...: కేసు నమోదు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 22):**
ఓ వృద్ధురాలు అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ తెలసిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు దౌల్తాబాద్ చెంద్రమ్మ (73)కు సుమారు మూడు సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చింది.అప్పటి నుండి చెంద్రమ్మ ఇంటికే పరిమితమైంది.మంగళవారం ఇంటి వద్ద ఉన్న వృద్ధురాలు చంద్రమ్మ క్రింద పడటంతో తలకు తీవ్రగాయం అయింది. గమనించిన కుటుంబ సభ్యులు తాండూరు పట్టణంలోని జిల్లా ఆసుపత్రికి వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పోందుతు బుధవారం ఉదయం చంద్రమ్మ మృతి చెందారు.మృతురాలు కొడలు నర్సమ్మ పిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ తెలియచేశారు.

# మద్యం షాపుల దరఖాస్తుల దాఖలు నేటితో ముగింపు

- మేడ్చల్ యూనిట్‌కి 5,548, మల్కాజిగిరి యూనిట్‌కి 4,800 దరఖాస్తులు
- గత ఏడాదితో పోలిస్తే ఈసారి తగ్గుదల
- 27న శ్రీ పలనీ కన్వెన్షన్‌లో డ్రా ద్వారా కేటాయింపు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్,22):**
మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ నేటితో (అక్టోబర్ 23) ముగియనుంది. నేడు చివరి రోజు కావడంతో దరఖాస్తులు సమర్పించేందుకు పోటీ పడే అవకాశం నెలకొననుంది. దరఖాస్తుల గడువు ముగియనున్న నేపథ్యంలో మేడ్చల్, మల్కాజిగిరి యూనిట్ల వద్ద అభ్యర్థుల రద్దీ గణనీయంగా పెరిగింది.



**జిల్లాలో రెండు యూనిట్లు:**
జిల్లాలో మేడ్చల్ యూనిట్, మల్కాజిగిరి యూనిట్‌లుగా రెండు యూనిట్లు ఉన్నాయి. మేడ్చల్ యూనిట్ పరిధిలో 118 షాపులు, మల్కాజిగిరి యూనిట్ పరిధిలో 88 షాపులు ఉన్నాయి.

**మేడ్చల్ యూనిట్‌లో దరఖాస్తుల వెల్లువ:**
మేడ్చల్ యూనిట్ పరిధిలో ఇప్పటి వరకు మొత్తం 5,548 దరఖాస్తులు నమోదయ్యాయి. ఇందులో నిన్న ఒక్కరోజే 14 కొత్త దరఖాస్తులు వచ్చాయి. చివరి రోజున మరికొన్ని దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**మల్కాజిగిరి యూనిట్‌లో హోరాహోరీ పోటీ:**
మల్కాజిగిరి యూనిట్ పరిధిలోని 88 షాపుల కోసం ఇప్పటి వరకు 4,800 దరఖాస్తులు నమోదయ్యాయి. ఇందులో నిన్న 18 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. షాపుల సంఖ్యతో పోలిస్తే దరఖాస్తులు గణనీయంగా ఎక్కువగా రావడం పోటీ తీవ్రతను సూచిస్తోంది.

**గత ఏడాదితో పోలిస్తే తగ్గుదల:**
గత ఏడాది మద్యం షాపుల కేటాయింపులో మేడ్చల్ యూనిట్‌కు 7,519, మల్కాజిగిరి యూనిట్‌కు 6,722 దరఖాస్తులు వచ్చాయి. ఈసారి వాటితో పోలిస్తే గణనీయంగా తక్కువ దరఖాస్తులు రావడం గమనార్హం. అధికారులు దీన్ని ఆర్థిక పరిస్థితులు, వ్యాపార అంచనాలు వంటి కారణాలతో అనుసంధానిస్తున్నారు.

**27న డ్రా ద్వారా షాపుల కేటాయింపు:**
దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక, ఈ నెల 27న ఫీర్జాదిగూడ శ్రీ పలనీ కన్వెన్షన్ సెంటర్‌లో డ్రా ద్వారా షాపుల కేటాయింపు జరగనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి సమక్షంలో డ్రా నిర్వహిస్తారు. డ్రా ఏర్పాట్లను ఎక్సైజ్ సూపరింటెండెంట్లు నవీన్ కుమార్, ఎస్.కె. ఫయాజుద్దీన్ పర్యవేక్షిస్తున్నారు.

**అభ్యర్థుల్లో ఉత్కంఠ:**
దరఖాస్తుల దాఖలు నేటితో ముగియనుండడంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొననుంది. తాము దరఖాస్తు చేసిన షాపులు డ్రాలో దక్కుతాయా లేదా అనే ఆతృతతో అందరూ 27వ తేదీ డ్రా వైపు చూపులు సారించారు.




## తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నేత బుయ్యాని...

### తమ కొడుకు పెండ్లి పత్రికను రోహిత్ రెడ్డికి అందించిన బుయ్యాని దంపతులు



**తాండూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 22):** తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ని బుధవారం నాడు తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మరియు ఆర్ బీ ఓ ఎల్ ప్యాక్టరీ అధినేత ఐన బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, ఆయన సతీమణి ఐన సరళ రెడ్డితో కలిశారు. తమ కుమారుని వివాహానికి రావాల్సిందింగా దంపతులు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కి వివాహ శుభ లేఖను అందజేశారు. హైదరాబాద్ నగరంలోని పైలెట్ రోహిత్ రెడ్డి నివాసానికి వెళ్లి పెండ్లి పత్రికను అందజేశారు. వచ్చే నెలలో జరిగే తమ కుమారుని వివాహానికి సంబంధించి న పత్రికాలను ఇవ్వడంలో శ్రీనివాస్ రెడ్డి దంపతులు బిజీ బిజీగా ఉంటున్నారు.

# నూతన తహసీల్దార్ జయశ్రీకి ఘనసత్కారం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): కడ్తాల్ మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన జయశ్రీని బుధవారం కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో కలిసి రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది తహసీల్దార్‌ను శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో ఆగమైన పత్తిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో చేతికొచ్చిన పత్తి నల్లబడి అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నది
- వర్షాలకు నల్లబడిన పత్తిని ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలి
- పత్తిరైతుల ఇబ్బందులు వివరించిన మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): వర్షాకాలం ముగింపులో ఎడతెరిపి లేకుండ కురుస్తున్న అకాల వర్షాలతో చేతికొచ్చిన పత్తిపంటలు నష్టపోయి అన్నదాతల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నట్లు మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. మాడ్గుల మండలంలో లక్షల రూపాయల పెట్టుబడులతో అత్యధికంగా పత్తి సాగుచేసిన రైతులకు అకాల వర్షాలు తీవ్ర ఆవేదనను మిగిల్చాయని, వర్షాలతో నల్లబడ్డ పత్తిని ప్రభుత్వం సిసిఐ ద్వారా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు బుధవారం జోజిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వర్షాకాల ఆరంభంలో సరైన మోతాదులో వర్షాలు కురువడంతో యేడాది పంటలు సాగుచేసిన రైతులంతా తమ పంటలు సమృద్ధిగా చేతికొస్తాయని ఆనందపడగా ఇటీవలి కాలంలో వరుసగా కురుస్తున్న వర్షాలకు పత్తిచేను ఎర్రబడి, పూత రాలిపోగా తీయడానికి సిద్ధంగా వున్న పత్తి అకాల వర్షాలతో చేనుపైనే నల్లబడి రైతుల కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పత్తికొనుగోలుకు ప్రభుత్వం సిసిఐలను ప్రారంభిస్తున్న తరుణంలో మండలంలోని అన్ని గ్రామాల్లో వర్షాలకు నల్లబడ్డ పత్తికి ప్రభుత్వం మద్ధతు ధర చెల్లించి పత్తిరైతులను ఆదుకోవాలని జోజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల వ్యాప్తంగా పత్తి రైతుల ఇబ్బందులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు జోజిరెడ్డి వివరించారు.

# రావిర్యాలలో ఘనంగా సదర్ ఉత్సవాలు

★ దున్నపోతుల విన్యాసాలతో యాదవులు ఆక ట్టుకున్నారు





మహేశ్వరం,మేజర్‌న్యూస్( అక్టోబరు 22): తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో సూర్యగిరి ఎల్లమ్మ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు మంగళవారం రాత్రి అట్టహాసంగా జరిగాయి.సంప్రదాయ పద్దతిలో ఉత్సావభరిత వాతావరణంలో సదర్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు.యాదవుల సంస్కృతి సాంప్రదాయాల ను ,భక్తి శ్రద్దలతో జరుపుకునే పండగఅని, ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత జరిగే సదర్ కార్యక్రమం నిర్వహిం చుకుటంఆరు.దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాటితో అద్భుతమైన ర్యాలీ నిర్వహించారు.దున్నపోతుల అలంకరణతో యాదవులు ప్రదర్శించిన విన్యాసాలతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్, అంబోజి శ్రీకాంత్ యాదవ్, గూదె బిక్షపతి యాదవ్ ,,దుర్గం మహేష్ యాదవ్,గూదె శ్రీనివాస్ యాదవ్,సురేష్ యాదవ్, దుర్గం ఆగమయ్య యాదవ్, సలేకుల బాల్‌రాజ్ యాదవ్, జింకల ప్రభాకర్ యాదవ్ ,కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, ఎరుకుల శివకుమార్‌గౌడ్ , యాదవ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# శబరి మహాపాదయాత్రకు తరలిన అయ్యప్పమాలధారణ భక్తులు

- నందిగామ అయ్యప్పదేవాలయంలో గురుస్వామి గిరీషన్ నాయర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- ఇరుముడులతో మహాపాదయాత్రకు తరలిన అయ్యప్ప మాలధారణ భక్తులు



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్పదేవాలయంలో బుధవారం గురుస్వామి గిరీషన్ నాయర్ ఆధ్వర్యంలో అయ్యప్పమాలధారణ భక్తుల ఇరుముడుల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాలధారణ భక్తుల అయ్యప్పనామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరాగా దేవాలయ సన్నిదానంలో మాలధారణ చేపట్టిన 14మంది అయ్యప్ప భక్తులు ఇరుముడుల అనంతరం గురుస్వామి అంజియాదవ్ ఆధ్వర్యంలో శబరి మహా పాదయాత్రకు తరలివెళ్ళారు.ఈ సందర్భంగా గురుస్వామి అంజియాదవ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా నందిగామ నుండి మాలధారణ భక్తులు శబరి క్షేత్రానికి పాదయాత్రగా తరలివెళ్తున్నట్లు తెలిపారు.పాదయాత్రకు బయలుదేరినవారిలో గురు స్వామి మల్లారెడ్డి (మల్లేష్), అయ్యప్పమాలధారణ భక్తులు శేఖర్, ప్రేమ్, శ్రీను, నాగార్జున రెడ్డి, నవీన్, అనంత్, అయ్యప్ప, వేణుగోపాల్, శ్రీకాంత్, నరేందర్,జంగయ్య ,జగదీష్, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): కేశంపేట గ్రామ పంచాయితీలో పారిశుద్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి బీఆర్ఎస్ నాయకుడు పోలెపోగు మురలీమోహన్ దీపావళి పండుగ సందర్భంగా బుధవారం దుస్తులను పంపిణీ చేశారు. పారిశుద్య కార్మికులకు దుస్తులను అందజేసిన మురలీమోహన్‌ను గ్రామస్థులు అభినందించారు.



# ఇల్లులేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

–సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22)ః ఇండ్లులేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. రామస్వామి డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్లలో భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల మున్సిపాలిటీలోని సర్వే నెం. 75లో 44 నెలలుగా ఇండ్లులేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఇండ్ల పట్టాల కోసం భూ పోరాటం నిర్వహిస్తున్నారన్నారు. భూ పోరాట కేంద్రంలో మంచినీళ్లు, కరెంట్ మౌలిక సదుపాయాలు లేకున్న మొక్కవోని దీక్షతో పోరాటం చేస్తున్న ప్రభుత్వం, అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని లేనిచో ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి. మక్బుల్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, సీపీఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు బాబురావు, యాదగిరి, పాపయ్య, పెంటయ్య, లలిత, భాగ్యమ్మ, వెంకటమ్మ, యాయ్య తదితరులు ఉన్నారు.

# దీపావళి పండుగ తో అందరికీ శుభాలు జరగాలి : మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాలు జరగాలని మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి ఆకాంక్షించారు. సోమ వారం దీపావళి పండుగ పర్వదినాన్ని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా మాజీ కౌన్సిలర్ ఉషారాణి కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దీపావళి పండుగ తో ప్రతి ఒక్కరికి శుభాలు జరగాలని అన్నారు.

## పోలీసు అమరవీరుల కోసం..

# కొండారెడ్డిపల్లి యువకుల రక్తదానం





కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): సమాజంలో శాంతి భద్రతలను పరి రక్షిస్తూ, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల కోసం కేశంపేట మండలం కొండారెడ్డిపల్లికి చెందిన యువకులు రక్తదానం చేశారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమీషనరేట్‌లో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి కొండారెడ్డిపల్లి యువకులు స్వచ్చందంగా తరలివెళ్లి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను సైబరాబాద్ పోలీసు కమీషనర్ అవినాష్ మహంతి, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం చేసిన వారిలో బీఆర్ఎస్ మండల నాయకులు ప్రేమ్‌కుమార్‌గౌడ్, ధశరథ్, యువకులు శ్రీశైలం, ఆసీఫ్, కర్ణాకర్ తదితరులున్నారు.

# పత్తులు.. ఒత్తులే...

- చేతికి వచ్చిన పత్తి పంటలు చేను పాలు
- లక్షల్లో పెట్టుబడులు
- దిగుబడి రాక లబొదిబో మంటున్న రైతన్నలు
- ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి రైతుల వినతి


పెద్దేముల్ మండలంలో కురిసిన వర్షాలకు పాడైన పత్తి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 22)ః** పత్తులు ఒత్తులుగా మారుతున్నాయి. పత్తి పంటను నమ్ముకున్న రైతన్నకు వరుణ దేవుడు నట్టెట ముంచేశాడు. నెల రోజుల పాటు అడవ దడప కురుస్తున్న వర్షాలకు చేతికి వచ్చిన పత్తి పంటలు తడిసి పాడవుతున్నాయని రైతన్నలు లబొదిబో మంటున్నారు. పెద్దేముల్ మండలంలో పత్తి పంటను నమ్ముకున్న రైతులకు అప్పులు తప్ప మరో మార్గం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. చినుకులు రాలడం ... పత్తి కాయలు మురుగడం ... ఉన్న పత్తి పంటలు వర్షం నీటికి తడిసి పాడవడం ... మంకరతో పూత రాలడంతో ఏమి చేయాలని రైతులు లబొదిబో మంటున్నారు.గత మూడేళ్ల నుండి పంటలు నమ్ముకున్న రైతుకు వరుణ దేవుడు నట్టెట ముంచడం జరుగుతుందని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు.

పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, రుద్రారం, గోపాల్‌పూర్, పెద్దేముల్, నాగులపల్లి, గాజీపూర్, మారేపల్లి, జనగాం, కాణాపూర్, బుద్దారం,కందనెల్లితో పాటు పలు గ్రామాలల్లో రైతులు కంది పంటతో పాటు పత్తి పంటలకు అనువైన నేలలు ఉండటంతో అధికంగా సాగుచేశారు. విత్తనం నాటిన సమయంలో వరుణ దేవుడు అనుకూలంగా కరుణించక పోవడం ...పంటలు చేతికి వచ్చిన సమయంలో పంటలు పాడవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు ఏలా చేయాలంటు అయోమయంకు ఉన్నారు. పెద్దేముల్ మండలంలో 80శాతం వరకు రైతులు పత్తితో పాటు కంది పంటలు సాగుచేశారు. పంటలు ఎదుగుతున్న సమయంలో ఈ ఏడాది ఏలాగైన అప్పులు తీరుతాయంటు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. చివరకు రైతన్నకు వరుణ దేవుడు ఏలాగో ముంచేస్తున్నడని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. కనీసం చేతికి వచ్చిన పంటలు కూడ అడప దడప చినుకుచ రాలడంతో ఉన్న పంటలు కూడ దక్కె పరిస్థితి లేదని అంటున్నారు.ఇప్పటికే పెద్దేముల్, నాగులపల్లి, రుద్రారం, ఇందూరు, బుద్దారంతో పాటు పలు గ్రామాలల్లో రైతన్నలు పత్తి తీయడం మొదలు పెట్టారు. ఇప్పటి వరకు కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాతం పంట పోలాలు 30 నుండి 40 శాతం వరకు పూర్తిగ పాడయ్యాయి. మిగిలిన పంట చేతికి దక్కుతుందంటే కురుస్తున్న వర్షాలకు ఆ పంటలు కూడ పాడవుతున్నాయని అంటున్నారు.


కురిసిన వర్షాలకు తడిసిన పత్తి పంట


గోపాల్‌పూర్ గ్రామంలో భారీ వర్షాలకు పాడై పత్తి పంట

### తుతు మంత్రంగా పంట సర్వేలు ...

భారీ వర్షాలకు పత్తి, కంది, మినుము, పెసర,సోయ పంటలు పాడై రైతులు లబొదిబో మంటున్న మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు నామ మాత్రంగా పాడైన పంటలు సర్వే చేస్తున్నారని గోపాల్‌పూర్, తట్టెపల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నరు. ఇంతకు గ్రామాలల్లో వ్యవసాయ అధికారులు ఎవరు , వారు ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి ఉందని పలు గ్రామాల రైతన్నలు వాపోతున్నారు. పది ఏళ్ల నుండి కురియని వర్షం ఈ ఏడాది భారీగ కురిసిన ప్రభుత్వం కనీసం పంట పరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటని గాజీపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. మండలంలో వందల ఎకరాలల్లో వివిధ రకాల పంటలు పాడైతే సంబందిత అధికారులు నాయ మాత్రంగా సర్వేలు చేసి మమ అనుపించారని పలు గ్రామాల రైతుల ద్వార తెలస్తుంది.

### పెట్టుబడి పెరిగింది ... దిగుబడి తగ్గింది

పత్తి పంటలు ప్రతి ఏటా పెట్టుబడులు పెరుగుతున్న దిగుబడి పెరుగడం లేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు. ఎకర పోలంలో పత్తి సాగు చేయాలన్న సుమారు రూ.30వేల నుండి రూ.40 వేల వరకు ఖర్చు అవుతుందని , దానికి ఎకరాకు సుమారు పంట దిగుబడి సుమారు 10 నుండి 16 క్వింటాళ్ల దిగుబడి వస్తే పెట్టుబడులు పోను రైతుకు కాస్త లాభం వస్తుందని, కనీసం ఎకరాకు రెండు నుండి మూడు క్వింటాళ్ల దిగుబడి వస్తే చేసిన కష్టం లేకున్న పెట్టిన పెట్టుబడులు వచ్చె నమ్మకం లేదని రైతులు అంటున్నారు. అతీభారీ వర్షాలతో పత్తి పంటకు జరిగిన నష్టం పై రైతులపై ఆర్ధిక భారం పడింది.మండలంలో చాల మంది రైతులు ప్రైవేట్, బ్యాంకులల్లో అప్పులు చేసి పంటలకు పెట్టుబడులు పెట్టారు.పంటలు చేతికి వచ్చె సమయంలో వరుణ దేవుడు నట్టెట ముంచారని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వం ఆదుకోవాలి....

**వీరప్ప రైతు, మాజీ సర్పంచ్ గాజీపూర్**



భారీ వర్షాలకు పంటలు పాడైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. పత్తి, కంది పంటలు పాడైన రైతులకు ఎకరాకు రూ.20వేల నుండి రూ.25 వేల వరకు చెల్లించాలి. ప్రతి ఏటా పెట్టుబడులు పెరిగి పోతున్నాయి. కనీసం రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చె ఆరు కూడ కరువయ్యారు. పరిహారం ఇస్తేనే రైతుకు న్యాయం జరుగుతుంది. గత మూడేళ్ల నుండి రైతన్నలు వర్షాలకు పంటలు పాడై ... దిగుబడులు రాక ... పెట్టుబడులు రెండింతలు పెరిగి అప్పుల పాలవుతున్నారు. కనీసం రైతులకు ఎరువులు కూడ అందటం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించాలి.

### ఎనమిది ఎకరాలకు పైగ పంట నష్టం...

**జైపాల్‌రెడ్డి రైతు – గోపాల్‌పూర్**



ఇలాంటి వర్షం, ఇలాంటి పంట నష్టం ఏ నాడు చుడలేం. పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామంలో మా నలుగురు కుటుంబ సభ్యులం సుమారు 20 ఎకరాలకు పైగా పత్తితో పాటు పసుపు పంటను సాగుచేశాం. కురిసిన భారీ వర్షాలకు సుమారు ఎనమిది ఎకరాలకు పైగా పత్తితో పాటు పసుపు పంట పాడైంది. పెట్టుబడులు లక్షల్లో ఖర్చు పెట్టాం. కానీ ఇంత వరకు ఏ వ్యవసాయ అధికారి వచ్చి పాడైన పంటలను చూడలేదు.పంటలు పాడైన విషయాన్ని మండల కేంద్రంకు వచ్చి సంబందిత అధికారులకు పిర్యాదు చేసిన అధికారులు స్పందించలేదు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలి.

### ఎకరాకు రూ.25వేలు చెల్లించాలి ....

**ఏసప్ప రైతు – తట్టెపల్లి**



భారీ వర్షాలకు పంటలు పాడైన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి. పంటలు పూర్తిగ దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25వేలు తగ్గకుండా పరిహారం చెల్లించాలి. గత మూడేళ్ల నుండి వర్షాలకు పంటలు పాడై అప్పుల పాలవుతున్నాం. రైతుల గోడు ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు.దీంతో ప్రతి ఏటా అప్పుల పాలవుతున్నాం. పెద్దేముల్‌య మండలంలో 100కు 90శాతం రైతన్నలు పంటలపై ఆదార పడి జీవనం సాగిస్తున్నారు. ఎకరా పోలంలో పత్తితో పాటు ఇతర పంటలు సాగుచేయాలన్న పెట్టుబడులు వేలల్లో ఖర్చు అవుతున్నాయి.

---

# రెవెన్యూ సదస్సుల ద్వారా తీసుకున్న ధరఖాస్తులను పరిష్కరించాలి

## : ప్రిన్సిపాల్ సెక్రటరీ లోకేష్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22)ః** జిల్లాలో భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అన్ని మాడుల్స్‌లో పరిశీలింఛి పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ సెక్రటరీ లోకేష్ కుమార్ అదనపు కల్లెక్టర్లకు ఆదేశించారు. బుధవారము హైదరాబాద్ నుండి జిల్లా అదనపు కల్లెక్టర్లకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సు లో అయన మాట్లాడుతూ... జిల్లా లో రెవెన్యూ సదస్సుల ద్వార వచ్చిన భూ భారతి ద్వార వచ్చిన దరకాస్తులను పూర్తి స్తాయీ లో పరిశీలించి ఆన్ లైన్ లో డేటా ఎంట్రి చేయాలనీ, గ్రామాలవారిగా రైతుల నుండి తీసుకున్న ప్రతి దరకాస్తులకు సంబంధించి సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన పెండింగ్ దరఖాస్తులను పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్ డి ఓవాసు చంద్ర, సెక్షన్ సుపరింతెన్డేంట్లు దీపక్, మున్నిర్, ఇడిఎం మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.


వీడయో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్, తహసిల్దార్‌లు

## ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన కొండకల్ కురుమ సంఘం సభ్యులు

శంకర్ పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లన్న, బీరప్ప, కొండ పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపనకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. బుధవారం రోజున ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను వెంకటయ్య ఆధ్వర్యంలో కొండకల్ కురుమ సంఘం నాయకులు ఆయనను కలిసి విగ్రహ ప్రతిష్టాపనకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూనిర్వాసితులకు పరిహారం

▶▶ ఎకరాకు 51.51 లక్షలు, 121 గజాల ఇంటి స్థలం

▶▶ రైతులు సమావేశంలో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి వెల్లడి



కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22):భూమి కోల్పోయిన ప్రతి రైతుకు పరిహారం అందుతుందని కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామ రైతులతో ఆర్డీవో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తిమ్మాయిపల్లి సర్వేనంబర్ 9లోని టీజీఐఐసీ భూసేకరణకు సంబంధించి ఎకరాకు 51,51,906 రూపాయలు,121 గజాల ఇంటి స్థలం భూ నష్టపరిహారం



ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిందని రైతులకు ఆర్డీవో వివరించారు. కార్యక్రమంలో తాహసీల్దార్, టీజీఐఐసీ డీజీఎం టీ.వీ.ప్రసాద్,మేనేజర్ అజీజా సుల్తానా, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఉసురు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

★తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు,మేజర్‌న్యూస్(అక్టోబర్ 22): రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యంగా చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నారని కాంగ్రెస్ రైతుల బతుకులతో ఆటలాడుకుంటుందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండు రంగారెడ్డి తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలపుతూ.. మొక్క జొన్న రైతులు దళారుల బారిన పడుతున్నారని, మంచి ధర ఉండడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 80 వేల ఎకరాలలో రైతులు సాగుచేస్తున్నారని పేర్కొన్నారు. మొక్క జొన్న పశువులకు, కోళ్ళ దానకు ఎక్కువ వినియోగించడం చాలా డిమాండ్ ఉండడంతో మెట్ట, వర్షాధార ద్వారా పల్లంగా ఉన్న భూములలో సాగుచేస్తున్నారని అన్నారు. గత వారం రోజుల నుండి కోత దశకు వచ్చిన మొక్కజొన్నను కోసి కల్లాలో నూర్పిడి చేసే పనుల్లో నిమగ్నమయ్యారని, వర్షాలు కురుస్తుండడంతో నిల్వచేసుకునే స్థలం లేకపోవడంతో కల్లాలోని మొక్కజొన్న పంటను దళారులకు తక్కువ ధరకు కొనుగోలు చేసి నిలువునా రైతులను దోచుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వం మొక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర 2300 ప్రకటించినప్పటికి, కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవండతో రైతులు ఆవేదన చెందుతున్నారని పాండురంగారెడ్డి ఆరోపించారు.కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ కపోవడంతో దళారులు 19 వందల నుంచి 2 వేల వరకు కొనుగోలు చేస్తూ డబ్బులు చెల్లించడానికి వాయిదాలు వేస్తు రైతులను నిలువునా దోపిడి చేస్తున్నారని ఆవేదన చెందారు. ఆరుగాలం కష్టించి పడించిన ధాన్యం నిల్వ చేయడానికి స్థలం లేక, గిట్టుబాటు ధర రాక ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించకపోవడంతో రైతులు దివాళ తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల బాధలు పట్టించుకోని ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఇప్పటికైన మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి 2400 రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కప్పాటి డిమాండ్ చేశారు.

## బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం

-మున్నూర్ కాపు సంఘం అధ్యక్షులు జి. శ్రీశైలం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22)ః బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించాలంటూ షాబాద్‌లో చేపట్టిన నిరాహార దీక్షలకు బుధవారం చేవెళ్ల మండల మున్నూర్ కాపు సంఘం ఆద్వర్యంలో మద్దతు తెలిపి నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మున్నూర్ కాపు సంఘం చేవెళ్ల మండల అధ్యక్షులు జి. శ్రీశైలం మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలంతా ఐక్యమత్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. బీసీలను మరోసారి మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందేనన్నారు. మద్దతు తెలిపిన వారిలో జి. నరేష్, మున్నూర్ దామోదర్, జంగయ్య, మహేష్ , మహేందర్ తదితరులు ఉన్నారు.

## నందిగామ శివాజీ యూత్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నందిగామ, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): నందిగామ మండల కేంద్రంలో బుధవారం శివాజీ యూత్ నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు. స్థానిక ఈదుల్లా రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో శివాజీ యూత్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా నూతన అధ్యక్షులుగా చించేటి శివకుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా పాశం వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీహరి గౌడ్, కోశాధికారిగా సంతోష్ గుప్తలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎం.శ్రీనివాస్, బంటు, చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి చంద్రశేఖర్, అగ్గి సురేష్, వెంకటేష్ యాదవ్, పిట్టల కృష్ణ, యాదయ్య, గోపాల్ రెడ్డి, సాబేర్‌లను కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ హైందవ సంస్కృతి పరిరక్షణ కోసం యావత్ హిందూ జాతిని జాగృతం చేసిన చత్రపతి శివాజీ జాతికి చూపిన మార్గం యువతరానికి ఆదర్శమన్నారు.తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ శివాజీ యూత్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సార రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుల్జాభవానీ మాత మహోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): కడ్తాల్ మండలం కాన్గుబావితాండలో బుధవారం నుండి ఈనెల 24వరకు నిర్వహించే తుల్జాభవానీ మాత దేవాలయ మహోత్సవాలకు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్లను డిసిసి అధికార ప్రతినిధి గూడూరు భాస్కర్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్‌లు స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టతో పాటు ప్రతిరోజు భక్తులకు అన్నదాన కార్యక్రమాలతో పాటు వివిధ భక్తి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, మండల సేవాదళ్ అధ్యక్షులు గురిగల్ల లక్ష్మయ్య, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నాయకులు మాలే మల్లేష్, సత్యం యాదవ్, యాదయ్య, శంకర్, వడ్డె రాజు, రవీందర్, పత్య నాయక్, జంగయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాడ్గులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాక

★మధ్యాహ్నం 3గంటలకు మాడ్గుల రైతు వేదికలో ఎమ్మెల్యే చేతులమీదుగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు, కెఎల్ఐ, డిఎల్ఐ కాలువల భూనిర్వాసిత రైతులకు పరిహారం చెక్కుల పంపిణీ

★లబ్ధిదారులు, అన్ని గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): మాడ్గుల మండల కేంద్రానికి గురువారం నిర్వహించే కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. స్థానిక రైతువేదికలో మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే కార్య క్రమంలో ఎమ్మెల్యే చేతులమీదుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 53మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా మంజూరుచేసిన చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని, అదేవిధంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కాలువతో పాటు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డి-82 ఉపకాలువ నిర్మాణంలో భూములు కోల్పొయిన సుమారు 70మంది రైతులకు మంజూరైన పరిహారం చెక్కులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేయడం జరుగుతుందని బికెఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా పథకాల లబ్ధిదారులు, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోరారు.ఈ మేరకు బుధవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ చెక్కుల పంపిణీ వివరాలను వివరించారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): కొత్తూర్ మండలం తిమ్మాపూర్ క్రాస్‌రోడ్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని 60యేండ్ల వ్యక్తి మృతిచెందినట్లు కొత్తూర్ సి.ఐ వెంకన్న తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం మహేశ్వరం మండలం అమిర్‌పేట్ గ్రామానికి చెందిన మామిళ్ళ పాండు (60) అనే వ్యక్తి తిమ్మాపూర్ సమీపంలోని కంపెనీలో పనిచేయడానికి వచ్చి ఉదయం 5-30 గంటల సమయంలో తిమ్మాపూర్ క్రాస్‌రోడ్ వద్ద హైద్రాబాద్ - బెంగుళూరు జాతీయ రహదారిని దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని పాండు తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు సి.ఐ వివరించారు. ఈమేరకు మృతుడి బావ అమీర్‌పేట్‌కు చెందిన గాజుల శ్రీశైలం ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వెంక న్న వివరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

# మౌలిక సదుపాయాలు కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22):** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వానాకాలం (ఖరీఫ్) 2025-26 ధాన్యం కొనుగోలుపై సన్నాహక మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలు నీటి నిలువలు నిలిచే ప్రాంతాల్లో కాకుండా ఎత్తైన ప్రదేశాల్లో అన్ని రకాల వాహనాల రవాణాకు అనుకూలంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు అయిన కరెంటు, నీటి వసతి, కూర్చోవడానికి కుర్చీలు, టెంట్ వంటి వసతులు కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో కేంద్రం పేరు మద్దతు ధర టోల్ ఫ్రీ నంబర్ తో కూడిన ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్నధాన్యం, దొడ్డు ధాన్యం వేరువేరుగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సన్నధాన్యం నింపుకునే గోనెసంచులపై »S« అనే అక్షరాన్ని తప్పనిసరిగా ముద్రించాలని ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సన్నధాన్యం దొడ్డు ధాన్యం వేరువేరుగా లారీలలో మిల్లులకు రవాణా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2389 రూపాయలు, సాధారణ రకం ధాన్యానికి 2369 మద్దతు ధరను నిర్ధారించడం జరిగిందని అలాగే సన్న ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున అదనంగా బోనస్ చెల్లించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తూనిక యంత్రాలతో పాటు ధాన్యం శుభ్రపరిచే, తేమ శాతం కొలిచే యంత్రాలను మరియు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులో చేర్చే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 135 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయునట్లు, జిల్లాలో లక్ష 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు అంచనాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందని అదేవిధంగా మండల స్థాయిలో కూడా ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.సన్నాహక మరియు శిక్ష కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, జిల్లా సహకార అధికారి నాగార్జున, డీసీఎంఎస్ అధికారి శ్యాంసుందర్, వ్యవసాయ, ఐకెపి, పిఎసిఎస్, డిసిఎంఎస్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రజాక్షేత్రంలో పోలీసుల త్యాగం మరువలేనిది

### - పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మోహన్ రెడ్డి ..



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తూ ఎమ్మెల్యే టిఆర్ఆర్, ఎస్పీ నారాయణ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్22):** ప్రజాక్షేత్రంలో పోలీసుల త్యాగం మరువలేనిదని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మోహన్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణంలో ని ఎస్ గార్డెన్లో పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం పోలీస్ అమరవీరుల చిత్రపటాలపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ.... పోలీస్ ఫ్లాగ్ డే అనేది మనందరికీ గర్వకారణమైన రోజు అని అన్నారు. సమాజానికి రక్షణగా నిలిచి, విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన వీర పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న నిస్వార్థ సేవ వెలకట్టలేదన్నారు. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనమని రక్తదానం చేయడంలో పోలీసులు ముందుండడం ఎందరికో ఆదర్శమన్నారు. ఈ రక్తదానం ద్వారా అనేక మంది నిరుపేదలకు, అత్యవసర వైద్యం అవసరమైన వారికి కొత్త జీవితం లభిస్తుందన్నారు. పోలీసు శాఖ ప్రజలకు మరింత చేరువ కావడానికి, వారిపై ప్రజలకు మరింత విశ్వాసం పెరగడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. పరిగి నియోజకవర్గ ప్రజల తరఫున పోలీస్ అమరవీరులకు నివాళులర్పిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీస్ అధికారులను, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా



రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్, ఎస్పీ నారాయణ రెడ్డి.

అభినందిస్తున్నాను అని తెలిపారు.ప్రాణాపాయ పరిస్థితుల్లో లేదా అత్యవసర సందర్భాల్లో మనకు కావాల్సిన రక్త గ్రూప్ అందుబాటులో ఉండకపోవచ్చు. ఇలాంటి రక్తదాన శిబిరాల ద్వారా అన్ని రకాల రక్త నమూనాలు సేకరించబడతాయి, తద్వారా మనం అనేక ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుంది.ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాని తెలిపారు. గతంలో తను కూడా ఎన్నో సందర్భాల్లో రక్తదానం ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. ఆర్మీ సైన్యంలో కర్నల్గా తన చిన్నాన్న టీ.రామచంద్ర రెడ్డి సేవలందించారని భారత వైమానిక దళంలో సర్జెంట్గా తమ అన్న రవీందర్ రెడ్డి సేవలందించగా, తమ పెద్దనాన్న కీర్తి శేషులు టి.వెంకటరామ్ రెడ్డి అడిషనల్ ఎస్పీగా పనిచేసి పోలీస్ శాఖలో విశిష్ట సేవలందించి గొప్ప పేరు తెచ్చుకున్నారని ఇలా తమ కుటుంబం నుంచి కూడా పోలీస్ శాఖ ద్వారా దేశ ప్రజలకు సేవలందించడం గర్వకారణంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పోలీస్ శాఖలో దాదాపు 18 వేలమంది వివిధ విభాగాల్లో ఉద్యోగాలను రిక్రూట్ చేయడం జరిగిందని, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సుస్థిరంగా ఉండడమే పెట్టుబడుల రాకకు ప్రధాన కారణం అన్నారు. ఇతర దేశాల నుండి, రాష్ట్రాల నుండి పెట్టుబడులు మన రాష్ట్రానికి రావడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ శాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ, తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు దాదాపు 80 వేల ఉద్యోగాలు రిక్రూట్ చేయబడ్డాయని ఇంకా మరిన్ని ఉద్యోగాలను భర్తీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఎస్సై కృష్ణా మోహన్, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పేదల ప్రభుత్వం

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ




**దోమ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22)ః**
దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజను నిర్వహించారు. ఇల్లు లబ్ధిదారుడు చాపల అఖిల/బద్రి లబ్ధిదారుడు మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నామని చెప్పారు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాపల వెంకటయ్య, మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మజ్జిగ వెంకటయ్య, చాపల శ్రీనివాస్, వడ్ల సురేందర్, కొత్త అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి వెంకటయ్య, మజ్జిగ రాములు, కావలి లక్ష్మయ్య, మజ్జిగ మహేష్ చాపల ఆంజిలయ్య, మజ్జిగ నర్సింలు, పిల్లి వెంకటయ్య,బండి వెంకటయ్య, కావలి ఆంజనేయులు చాపల ఆనంద్ కుమార్, ఆర్ నారాయణ రెడ్డి, పిల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ విభాగంలో

# కీలక బాధ్యతలు చేపట్టిన ప్రీతం

- ఎస్సీ వర్గాల గౌరవాన్ని పెంచిన నియామకం
- మేడ్చల్ నేతల శుభాకాంక్షలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్ 22):**
ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం నేషనల్ కోఆర్డినేటర్గా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం నియమితుడయ్యాడు. బుధవారం రోజు ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుర్రి మహేష్, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు పత్తి కుమార్తో కలిసి ప్రీతంను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**ఎస్సీ వర్గాల బలోపేతానికి కాంగ్రెస్ కట్టుబాటు: కుర్రి మహేష్**

ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని, ప్రీతం నియామకం ఎస్సీ వర్గాల గౌరవాన్ని పెంచిందని తెలిపారు. పార్టీ బలపడేందుకు ప్రతి స్థాయిలో కృషి చేస్తామని అన్నారు.

**పార్టీ నిర్ణయం ఎస్సీ నాయకులకు ఉత్సాహం కలిగించింది:పత్తి కుమార్**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. పార్టీ హైకమాండ్ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న ఎస్సీ నాయకులకు నూతన ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు. ప్రీతం నిష్ఠ, కృషి, సామాజిక సేవను గుర్తించి ఉన్నత పదవికి ఎంపిక చేయడం గర్వకారణమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ బక్కని నర్సింగ్ రావు, కీసర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చినింగని నర్సింహ్మా, బోడుప్పల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుకూరు నవీన్, పోచారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, నాగారం మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంగ సంతోష్, ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిరి, భూసంరక్షణ సమితి చైర్మన్ బుగ్గ మైసయ్యతో పాటు ఎస్సీ విభాగం నాయకులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన హోంగార్డు అధికారి మహేష్ సేవలు అభినందనీయం...

## జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22):**
పదవీ విరమణ పొందిన హోంగార్డు అధికారి మహేష్ ను జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ…"సుదీర్ఘ కాలం పాటు క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహించిన హోంగార్డు మహేష్ గారి సేవలు ఎంతో అభినందనీయం అన్నారు. హోంగార్డుగా మహేష్ పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివి అన్నారు.పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆయన భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా హోంగార్డు మహేష్ కు ఎస్పి నారాయణ రెడ్డి జ్ఞాపికను అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఆర్ ఐ దేవిడ్, జిల్లా హోం గార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్ ,తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## కంటి వ్యాధి చికిత్స మెడికల్ క్యాంప్‌లకు

# ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22)ః**
జిల్లాలో ప్రజలకు కంటి వ్యాధి మరియు కంటి పొరలకు సంబంధించి కంటి స్క్రీనింగ్ చేయడానికి శంకర్ నేత్రాలయము హైదరాబాద్ వారు ముందుకొచ్చారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి జూమ్ సమావేశము నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ… జిల్లాలో అన్ని మండలాలో ఏంపిడిఓలు, మెడికల్ అధికారులు కలిసి మెడికల్ క్యాంపు నిర్వహణకు చర్యలు చేపట్టాలని సూచించారు. క్యాంపు నిర్వహణకు లోకేషన్ గుర్తించడం, కంటి చూపు తక్కువ ఉన్న వారిని, మరియు కంటి వ్యాధితో బాధ పడుతున్న వారిని క్యాంపుకు తీసుకురావడం, క్యాంపు నందు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడము పై పలు సూచనలు చేశారు. పి ఎచ్ సి లలో మరమ్మత్తు పనులు పూర్తి అయ్యాయా, పెండింగ్ ఏమైనా ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారులకు ఉపాది హామీ పథకం క్రింద 90 రోజులు పని దినాలు కల్పించాలని, ఎస్‌బిఎం క్రింద ఒక మరుగు దొడ్డి మంజూరు చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా బ్యాంకుల ద్వార ఒక లక్ష రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అప్పుగా ఇంప్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ లు సుదీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, డిఎంఅండ్ఎచ్ఓ పవిత్ర, ఏంపిడిఓలు, ఏపిఓలు, ఎపిఎంలు, మెడికల్ ఆఫీసర్స్ సంబంధిత అధికారులు తదిరులు ఉన్నారు.

# తట్టెపల్లి పంచాయతి కార్యదర్శి గోపాల్‌పై దాడి...

## పోలీసులకు పిర్యాదు చేసిన కార్యదర్శులు



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 22)ః**
పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి గోపాల్ పై దాడీ కలకలం రేగింది. ఈ సంఘటనపై మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు బుదవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లీ వ్రాత పూర్వకంగా పిర్యాదు చేశారు.పంచాయతి కార్యదర్శి గోపాల్ పై దాడీ చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేయాలని కోరారు.

వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ సుమారు ఏడాది పైగా విధులు నిర్వహిస్తున్నాడు. తట్టెపల్లి గ్రామానికి చెందిన లాల్‌సింగ్ అనే వ్యక్తి తట్టెపల్లి గ్రామంలోని భవానినగర్‌లో బోరు మోటార్ మరమ్మత్తులకు గుర్తెందని కార్యదర్శి గోపాల్‌కు వివరించాడు.అయితే తప్పకుండా మరమ్మత్తులు చేయిస్తానని లాల్‌సింగ్‌కు కార్యదర్శి తెలిపారు.అయిన వినకుండా మంగళవారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద విధులు నిర్వహిస్తున్న గోపాల్‌పై లాల్‌సింగ్ దాడీ చేశాడు.కార్యదర్శిని భూతు మాటలు తిడుతు గ్రామంలో ఉద్యోగం ఏలా చేస్తావని బెదరించాడు. దీంతో కార్యదర్శి గోపాల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు పెద్ద ఎత్తున పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లీ పోలీసులకు పిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ తెలిపారు.

## సిపిఎం ఆధ్వర్యంలో

# రహదారి పక్కన మొక్కల తొలగింపు



**యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22):**
యాచారం మండల కేంద్రం, ఫార్మ పోలీస్ స్టేషన్ పరిధి లోని నానక్ నగర్ గ్రామంలో శివారు ప్రాంతాల రహదారి పక్కన పెరిగిన గడ్డిని, చెట్లను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం మేడిపల్లి ఫార్మ పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ…సమాజ సేవలో సిపిఎం ముందుంటుందని, అందుకు నిదర్శనం గత నాలుగు రోజుల నుండి నానక్ నగర్ శివారు ప్రాంతాల్లో మొత్తం రోడ్లపైకి వస్తున్న చెట్ల తొలగింపు కార్యక్రమం నిర్వహించి, వాహనదారులకు ప్రమాదాలు చోటు చేసుకోకుండా రక్షిస్తున్నారని తెలిపారు. సీపీఎం పార్టీ చేస్తున్న ఈ కార్యక్రమం చాలా గొప్పది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కట్టెల కృష్ణ, కొప్పు రాములు, చల్ల కృష్ణ రెడ్డి, గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సంగేమ్ మహేందర్, కందుకూరి బుచ్చయ్య పాల్గొన్నారు.

## రైతుల ఉసురు తీస్తున్న

# కాంగ్రెస్ సర్కార్

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు**
**కప్పాటి పాండు రంగారెడ్డి**



**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 22) :** కాంగ్రెస్ సర్కార్ రైతుల ఉసురు తీస్తుందని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, మొక్కజొన్న రైతులు దళారు బారిన పడుతున్నాని తెలిపారు. మొక్కజొన్నకు మంచి గిరాకీ ఉండటంతో జిల్లా వ్యాప్తంగా సుమారు 80 వేల ఎకరాల్లో రైతులు సాగు చేసినట్లు చెప్పారు. మొక్క జొన్న పశువులు, కోళ్లకు దాణకు ఎక్కువగా వినియోగిస్తుండటంతో మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. మొక్క.జొన్న కోత దశకు వచ్చిందని, జిల్లాలో అనేక ప్రాంతాల్లో మొక్కజొన్నను కోసి నూర్పిడి చేసే పనుల్లో రైతులు బిజీగా ఉన్నట్లు, వర్షాలు కురువడంతో మొక్కజొన్న నిల్వ చేసుకునేందుకు అవకాశం లేకపోతుందని, రైతులు కల్లంలోనే పంటను వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. దళారులు, వ్యాపారులు కలిసి రైతులను దోపిడి చేస్తున్నారని ఆరోపించారు. మొక్కజొన్నకు ప్రభుత్వం గిట్టుబాటు ధర రూ.2,300 ప్రకటింటించినా .. నేటికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందరన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ. 2400 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. లలితాదేవి




బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్యాధికారి కె. లలితాదేవి

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (ఆక్టోబర్ 22) :**
ఎయిడ్స్‌పై అవగాహన అవసరమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. లలితాదేవి అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ, హెచ్ఐవీ నియంత్రణ యచూనిట్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆమె పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షతను రూపుమాపేందుకు అవాహన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీ, ఎయిడ్స నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదన్నారు. సమాజంలో ఈ వ్యాధికి గురైన వారిపై వివక్ష చూపొద్దని సూచించారు. ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధిపై గ్రామ స్థాయి నుంచి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారులు, జిల్లా టీబీ అధికారి డాక్టర్ పాపారావు, డబ్ల్యుహెచ్‌వో కన్సల్టెంట్ డాక్టర్ శ్రీఘణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయోషా, దిశ సీపీఎం నరేందర్, సీఎస్‌వో రమేష్, దిశ సిబ్బంది, టీబీ నియంత్రణ అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి...

● కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్ ● ఎస్సై రాథోడ్ వినోద్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ.. ● హెల్మెంట్ ధరింపు ప్రాముఖ్యతపై పోలీసులు అవగాహన..



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్( అక్టోబర్ 22):** ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్ తెలిపారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతాపూర్ చౌరస్తా సమీపంలో బుధవారం ఎస్సై వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కుటుంబంలో కుటుంబ పెద్దలు పోగొట్టుకుంటే కుటుంబమే రోడ్డు పాలవుతుందని వాహనాలు నడిపే వారు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనాలు అతివేగం నడపడం ప్రాణాలకు ముప్పు అని గుర్తు చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ మోటర్ యాక్ట్ ప్రకారం 18 సంవత్సరాలు నిండిన వారు వాహనాలు నడిపించాలని, మైనర్ లకు వాహనాలు ఇస్తే వారి యొక్క కుటుంబ పెద్దలకు తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అన్నారు. త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారికి జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని, అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కీసరలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ శిబిరము

## సామాజిక బాధ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కీసరలో విద్యార్థుల ర్యాలీ



**కీసర,మేజర్ న్యూస్,(అక్టోబర్ 22):**

యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యూకేషన్ ఉస్మానియా యూనివర్సిటి ఎన్.ఎస్. ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో కె. ఆర్.కె. డిగ్రీ కాలేజి కీసరలో ఎన్.ఎస్.ఎస్. జాతీయ సేవా పథకము శిబిరం ప్రారంభమైంది. బుధవారం నుండి 7 రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారు. శిబిర ప్రారంభోత్సవములో భాగంగా NSS విద్యార్థిని, విద్యార్థులు కీసర మండల కేంద్రంలో ఊరేగింపు నిర్వహించారు . యువత మత్తును మానుకోవాలని, పరిసరాల శుభ్రత, బాలికల చదువు, యవతా మేల్కొని దేశాన్ని కాపాడాలనే నినాదాలతో ప్రజలకు అవగాహన సామాజిక బాధ్యతలను గుర్తుచేశారు. వారం రోజుల పాటు NSS విద్యార్థిని విద్యార్థులు కీసర గ్రామ ప్రజలతోమమేకమై, ఇంటింటి సర్వే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన, భేటి బచావో బేటీ పడావో, సేంద్రియ వ్యవసాయం, మత్తుపానీయాలు యువత మానుకోవాలని తద్వారా ఆరోగ్యంతోపాటు, సామాజిక భాద్యతలను నిర్వర్తించాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు చేయడం, ప్రేరణ కల్పించడం తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్పిటి విద్యా కళాశాల ప్రొఫైసర్ డా.ధర్మతేజ, డా.కిష్టయ్య, కె.ఆర్.కె కళాశాల కరస్పాండెంట్ కె.రాధా కృష్ణ రెడ్డి, ఆచార్య నరేంద్ర, డా.సునీత, డా.మల్లేశం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ సీతారామాంజనేయ స్వామి వార్షికోత్సవం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) :** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం 15వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయంలో హెూమం, అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపకులు, చైర్మన్, గ్రామ మాజీ సర్పంచ్ వేముల మమత మహేష్ గౌడ్ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ వేడుకలో గ్రామ మాజీ సర్పంచ్ నానావత్ రూప్ సింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచులు వేముల సత్తయ్య గౌడ్, వేముల పరమేష్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల రాజు గౌడ్, మాజీ వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, మండల కృష్ణ గౌడ్, వేముల శంకర్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, వేముల మహేశ్వర్ గౌడ్, వేముల కుమార్ గౌడ్, మంతెన సాయి రెడ్డి, వేముల ప్రకాష్ గౌడ్, వేముల విక్రమ్ గౌడ్, వేముల పృథ్వీరాజ్ గౌడ్, కట్కూరి భాను గౌడ్, కట్కూరి మంగ, కట్కూరి శ్రావణి, డొంకెన శ్రావన్ గౌడ్, వేముల మణిశరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు దేవనూరి రాజేశ్వర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామస్థులు, భక్తులు భారీగా హాజరై స్వామివారి ఆశీర్వాదం పొందారు.

## దీపావళి రోజున రోడ్డు ప్రమాద ఘటనలు

● రాష్ట్ర స్థాయిలో 108 వచ్చిన కాల్స్ ఆధారంగా సర్వే ● తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోనే అత్యధికం ● మేడ్చల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్



కీసర,మేజర్ న్యూస్,(అక్టోబర్ 22):

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో దీపావళి పండుగ రోజున ఎక్కువగ రోడ్డు ప్రమాద ఘటనలు జరిగాయని మేడ్చల్ జిల్లా 108 ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 108 అంబులెన్స్ కు వచ్చిన కాల్స్ ఆధారంగా సర్వే చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ ఒకటవ తేదీ నుండి 19వ తారీకు వరకు మేడ్చల్ జిల్లాలో 23 రోడ్డు ప్రమాద ఘటనలు జరగగా కేవలం దీపావళి పండుగ ఒక్క రోజే 37 రోడ్డు ప్రమాద ఘటనలు జరిగాయన్నారు. ఈ 37 రోడ్డు ప్రమాద ఘటనలకు 108 అంబులెన్స్ లను ప్రమాదం జరిగిన స్థలానికి పంపించి రోడ్డు ప్రమాద ఘటనలో గాయపడిన బాధితులను సురక్షితంగా హాస్పిటల్ కు తరలించి వారిని ప్రాణప్రాయం నుండి తప్పించామని ప్రోగ్రామ్ మేనేజర్ తెలియజేశారు.

Trauma (Vehicular)

| District | Normal day (1 to 19th Oct) | Diwali day (20th Oct) | Variation |
|---|---|---|---|
| Adilabad | 6 | 3 | -52.6% |
| Bhadradri Kothagudem | 10 | 13 | 33.7% |
| Hanumakonda | 7 | 8 | 20.0% |
| Hyderabad | 20 | 32 | 61.8% |
| Jagitial | 7 | 6 | -19.4% |
| Jangaon | 6 | 2 | -68.8% |
| Jayashankar Bhoopalpally | 3 | 2 | -38.2% |
| Jogulamba Gadwal | 3 | 1 | -64.3% |
| Kamareddy | 5 | 9 | 86.2% |
| Karimnagar | 10 | 9 | -12.4% |
| Khammam | 11 | 23 | 107.0% |
| Kumuram Bheem | 2 | 1 | -59.5% |
| Mahabub Nagar | 8 | 5 | -40.4% |
| Mahabubabad | 7 | 6 | -19.4% |
| Mancherial | 6 | 5 | -21.1% |
| Medak | 8 | 5 | -40.8% |
| Medchal-Malkajgiri | 23 | 37 | 58.6% |
| Mulugu | 4 | 10 | 185.7% |
| Nagar Kurnool | 8 | 3 | -63.0% |
| Nalgonda | 15 | 22 | 45.6% |
| Narayanpet | 3 | 4 | 17.6% |
| Nirmal | 7 | 6 | -7.7% |
| Nizamabad | 10 | 10 | 1.1% |
| Peddapally | 6 | 4 | -28.0% |
| Rajanna Sircilla | 5 | 3 | -40.0% |

## ఎమ్మెల్యే టిఆర్ ఆర్‌ను కలిసిన అదనపు ఎస్పీ రాములు నాయక్



**పరిగి. మేజర్ న్యూస్ (అక్టోబర్ 22)** వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్ బుధవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాం మోహన్ రెడ్డి ను పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటి పన్నుల వసూళ్లపై కమిషనర్ సమీక్ష




ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) : పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు, బకాయిల వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ ఎస్. నిత్యానంద్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ఇంటి పన్ను బకాయిదారులకు ముందుగా సమాచారం ఇచ్చి, నిర్దిష్ట గడువులోగా చెల్లించని యజమానులపై వెంటనే డిమాండ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బిల్ కలెక్టర్లు 100 శాతం వసూళ్లు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే ఇంటి పన్నులు, బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. ఈ రివ్యూ సమావేశంలో మున్సిపల్ మేనేజర్, రెవెన్యూ అధికారి, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## కొకట్ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత...

### యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి






**యాలాల ,మేజర్ న్యూస్(అక్టోబర్22):** ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నా,అక్రమార్కుల తవ్వకాలు ఆగడం లేదు. కొకట్ వాగు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సమాచారంతో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 2 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య...



(శ్రీకాంత్ ఫైల్‌ఫోటో)

మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్22) మర్పల్లి మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పొట్టిశ్రీకాంత్ నగరంలో ఉంటూ ఓ ప్రైవేట్ గా ఓ షాపులోపనులు చేస్తూ జీవనం సాగించే వాడనీ దీపావలి పండుగా నిమిత్తం మర్పల్లి కి రెడు రోజుల క్రితం వచ్చాడనీ మృతుడికి మైందో ఏమో కాని కాని బుధవారము నాడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు కొందరు తెలిపారు. ఈ మెరకు రైల్వేపోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీఓ

యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22): యాచారం మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీఓ రాధారాణి పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పంచాయతి కార్యదర్శి ద్వారా స్థానిక లబ్ది దారుల వివరాలు తెలుసుకొని, లబ్ది దారులతో మాట్లాడుతూ... సకాలంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్న ప్రతి నిర్మాణంకు సకాలంలో బిల్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇళ్ల నిర్మాణం, బిల్లు మంజూరి విషయాల్లో అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరేలా చర్య తీసుకుంటామన్నారు. అనంతరం ఈ జీ ఎస్ సిబ్బందితో కలిసి ఉద్యాన వన తోటలు పరిశీలించారు.



## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

– ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): ఆపదలో ఉన్న నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని షాద్‌నగర్ ఏఎంసీ డైరెక్టర్ చెదురువెళ్లి భాస్కర్‌గౌడ్ అన్నారు. కేశంపేట మండల నిర్దవెళ్లి గ్రామానికి చెందిన శేరి నర్సమ్మకు బుధవారం ఆయన సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన 75 వేల రూపాయల ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. నర్సమ్మ జరిగిన ప్రమాదంలో గాయపడింది. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యేను కలువగా ఆయన సీఎంఆర్‌ఎఫ్ నుంచి 75 వేలు ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. చెక్కు అందుకున్న నర్సమ్మ కుటుంబసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్‌కు, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దిద్దెల ముత్యాలు, ఖాజాపాష, బద్క మల్లయ్య, జంగయ్య, రామకృష్ణ, బోడ మల్లేష్, కటికె మహేష్, సిల్వేర్ చంద్రయ్య, నర్సింహ్మా, దిద్దెల సురేష్, రాజు, రమేషులు పాల్గొన్నారు.

## అల్మాస్ గూడలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22): రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ పరిధిలోని అల్మాస్ గూడ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర వ్యాప్తంగా స్థలం ఉన్నా ఇళ్లు లేని పేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తూ, ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తోందిని అన్నారు. ఈ పథకం ద్వారా వేలాది మంది పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోంది. వనజ, అశినికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు. జయశంకర్ కాలనీకి చెందిన వనజ, అశ్విని అనే ఇద్దరిని ప్రభుత్వం ఇందిరమ్మ లబ్ధిదారులుగా గుర్తించి, ఇళ్ల మంజూరు. ఇంటికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఇందుకు ముందు నాలుగు నెలల క్రితం 24వ డివిజన్‌లో 10 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, వారిలో 8 మంది ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభించారు. మిగిలిన ఇద్దరు లబ్ధిదారులు ఇళ్లు ప్రారంభించకపోవడంతో కాంగ్రెస్ నాయకుడు మహేశ్వరం ఇన్‌ఛార్జ్ కిచ్చన్నగారి లాక్ష్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ సరస్వతి చొరవతో, పాత దరఖాస్తుదారులైన వనజ, అశ్వినికి ఇళ్లు మంజూరు చేయించటం జరిగిందిని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నవార్ మల్లారెడ్డి పేర్కొన్నారు.
కాంగ్రెస్ నేతల సమక్షంలో పత్రాల పంపిణీ. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, డివిజన్ అధికారి సుష్మిత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నవారు మల్లారెడ్డి, కమిటీ సభ్యులు జి.లక్ష్మయ్య, యాదగిరి, యేసు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అయ్యప్ప ఆలయంలో అన్నదాన కార్యక్రమం

శంకర్పల్లి మేజర్ న్యూస్ (అక్టోబర్ 22)శంకర్పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం నుండి డిసెంబర్ 26 వ తేదీ వరకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి గణపతి హోమం, 6 గంటలకు అభిషేకం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు రూ.31 వేలు ఆలయ కమిటీకి చెల్లించాలని అన్నారు. ఒకేరోజు ఎక్కువమంది ఆసక్తి చూపితే అందరికీ సమాన అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ముందుగానే ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

## దండు శేఖర్‌గౌడ్‌ను పరామర్శించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్

★విజయడైరీ చైర్మన్, నాగిల్ల మాజీ సర్పంచ్, కాంగ్రెస్‌నేతలతో కలిసి శేఖర్‌గౌడ్‌ను పరామర్శించి అండగా తామున్నామని భరోసానిచ్చిన బికెఆర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్ ఎమ్ఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి బుధవారం మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డిలతో కలిసి ఎమ్ఎన్‌జె ఆసుపత్రికి చేరుకొని శేఖర్‌గౌడ్‌ను పరామర్శించి ఆరోగ్యపరిస్థితి గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నట్లు యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్ తెలిపారు. అధైర్యపడవద్దని అండగా తామున్నామని ఈ సందర్భంగా దండు శేఖర్‌గౌడ్, కుటుంబీకులకు బికెఆర్ భరోసానిచ్చారని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు.

## ఏఐసిసి దళిత విభాగ కోఆర్డినేటర్ నగారిగారి ప్రీతం

★సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్ష, ఉపాధ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22): ఆలిండియా కాంగ్రెస్ కమిటి దళిత విభాగం కోఆర్డినేటర్‌గా నియమితులైన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతంను బుధవారం గాంధీభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసినట్లు డిసిసి ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్‌కమిటి ఎస్సీసెల్ అధ్యక్షులు పండి పెంటయ్య, ఉపాధ్యక్షుడినైన తనతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్, పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు చందుపట్ల యశశ్విన్, వర్కాల నాగరాజులతో కలిసి నగారిగారి ప్రీతంను శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి, రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కాంగ్రెస్ ఎస్సీసెల్ కృషిచేయాలని నగారిగారి ప్రీతం దిశానిర్దేశం గావించినట్లు గ్యార నర్సింహ్మా తెలిపారు.

## అధికారం ఉన్న లేకున్నా తనను నమ్ముకున్న ప్రజలకు అండగా ఉంటా: మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సౌభాగ్యనగర్ కాలనీలో బుధవారం 15 లక్షల రూపాయల నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ..... అధికారం ఉన్నా లేకున్నా తనను నమ్ముకున్న ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. సౌభాగ్య నగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా భూగర్భ డ్రైనేజీ సమస్య కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియడంతో. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారం వలన 15 లక్షలు నిధులతో భూగర్భ డ్రైనేజ్ పనులను నేడు ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షుడు శేఖర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెఎంసి అధికారుల నిర్వాకంలక్షల రూపాయల వేచించి కొనుగోలు చేసిన మొక్కలు చెత్త కుప్పల్లో పడేశారు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ నిధులు లక్షల రూపాయలను వెచ్చించి వన మహోత్సవం పేరుతో మొక్కలను కొనుగోలు చేసి వాటిని నాటకుండానే చెత్తకుప్పల్లో పడి వేశారు. పరిసరాలను పచ్చదనంతో నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్షేత్రస్థాయిలో మాత్రం ఆ ఉత్సాహం కనబడటం లేదు. ప్రభుత్వం కార్పొరేషన్లకు అందజేస్తున్న మొక్కలను చెత్త కుప్పల్లో పడేసి. కొన్ని చెట్లను నాటి ఫోటోలకి ఫోజులిచ్చి చేతులు దులుపుకుంటున్న అధికార యంత్రాంగం .నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కమిషనర్ 'నిశ్శబ్ద చొరవతో' కుర్మల్ గూడ హనుమాన్ దేవాలయ స్థలంపై ఆక్రమణ

"భక్తుల ఫిర్యాదులకూ స్పందన లేదు.. అక్రమ నిర్మాణం నిర్లక్ష్యంగా కొనసాగుతోంది"



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 22):బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్ కుర్మల్ గూడ గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయ స్వామి దేవాలయం స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి, అక్కడ అక్రమంగా ఇల్లు నిర్మాణం చేపట్టారు.స్థల ఆక్రమణ విషయం వెలుగులోకి వచ్చినప్పటి నుంచి గ్రామస్థులు, భక్తులు పలుమార్లు బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదులు చేసినా, ఎటువంటి చర్యలు తీసుకోకుండా, కమిషనర్ "నిశ్శబ్ద చొరవతోనే" నిర్మాణం కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.దేవాలయ భూమి ఆక్రమణపై భక్తుల ఆగ్రహందేవాలయ భూమి దుర్వినియోగం జరుగుతుండడంపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దేవాలయం ఉన్న చోట ఇల్లు ఎలా కట్టడానికి అనుమతి ఇచ్చారు. ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం బాధాకరం అని వారు మండిపడ్డారు.నేతలు..అధికారుల సదుపాయ రాజకీయాలే కారణమా..?మహేశ్వరం నియోజకవర్గంలో హనుమాన్ దేవాలయ స్థలాలపై జరుగుతున్న ఆక్రమణలు యాదృచ్ఛికం కావని, కొంతమంది రాజకీయ నాయకులు..అధికారులు చేతులు కలిపి దేవాలయ భూములను క్రమంగా ఆక్రమిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం తక్షణం దర్యాప్తు జరపాలి హిందూ సమాజం హెచ్చరికదేవాలయాల రక్షణకు ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి, ఆక్రమణదారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.దేవాలయాలపై దాడులు ఇక సహించం.. హిందూ సమాజం ఇక మౌనం వహించదు అని వారు స్పష్టం చేశారు.

# తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డికి ఘన వీడ్కోలు

- సిబ్బంది, ప్రజా ప్రతినిధుల సత్కారం
- సేవాభావంతో పనిచేసిన అధికారి



తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డిని సన్మానిస్తున్న సిబ్బంది



తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డికి వీడ్కోలు పలుకుతున్న మాజీ సర్పంచ్ జాం రవి, నాయకులు

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 22):**
మూడుచింతలపల్లి తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి బదిలీ కావడంతో బుధవారం ఆయనకు కార్యాలయ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిబ్బంది, నాయకులు మాట్లాడుతూ,... వెంకట నరసింహారెడ్డి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేశారని, అందరితో సఖ్యతగా వ్యవహరించి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారని తెలిపారు. తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల పట్ల మమకారంతో, సిబ్బందిపై అనురాగంతో వ్యవహరించడం వెంకట నరసింహారెడ్డి ప్రత్యేకతగా నిలిచిందని తెలిపారు. ఆయన సేవలు మూడుచింతలపల్లి మండల అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయని సిబ్బంది గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానం చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: డైరెక్టర్ రవీందర్ నాయక్

**జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమీక్షా సమావేశం**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(అక్టోబర్,22):
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ డైరెక్టర్ డా. బి. రవీందర్ నాయక్ అన్నారు.

బుధవారం ఆయన మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి, జిల్లా ప్రోగ్రాం అధికారులు, సెక్షన్ ఇన్‌చార్జ్‌లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అమలవుతున్న టీబీ నియంత్రణ, ఎన్‌సీడీ (అసంవహార వ్యాధులు), ఇమ్యూనైజేషన్, ఫ్యామిలీ ప్లానింగ్, ఆసుపత్రుల నిర్వహణ వంటి ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించామని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ప్రతి కార్యక్రమం పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సేవల నాణ్యత పెంపుతో పాటు ప్రజల్లో ఆరోగ్య అవగాహనను పెంచే చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

ప్రజా ఆరోగ్య వ్యవస్థను బలపర్చడంలో వైద్య సిబ్బందంతా బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని డా.రవీంద్ర నాయక్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఉమా గౌరి, ప్రోగ్రాం అధికారులు డా. మల్లీశ్వరి, డా. చంద్రకళ, డా. శ్రీదేవి, డా. సత్యవతి, డా. కౌశిక్, డా. వినోద్, వసంత కుమారి, అలాగే కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ స్ట్రోక్ డే సందర్భంగా మెడినోవా హాస్పిటల్‌లో ఉచిత స్ట్రోక్ క్లినిక్

## మేడ్చల్‌లో తొలి స్ట్రోక్ క్లినిక్ ప్రారంభం డా. ఆదర్స్




**మేడ్చల్, మేజర్ న్యూస్ (అక్టోబర్, 22):**
ప్రపంచ స్ట్రోక్ డేను పురస్కరించుకొని మేడ్చల్‌లోని మెడినోవా సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ వారు ఉచిత స్ట్రోక్ క్లినిక్‌ను ప్రారంభించారు. అక్టోబర్ 23 నుండి 29 వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఉచిత క్లినిక్ కొనసాగనుంది.

ప్రతి సంవత్సరం అక్టోబర్ 29న ప్రపంచవ్యాప్తంగా స్ట్రోక్ డే జరుపుకుంటారు. స్ట్రోక్ అనేది ప్రాణాంతక ఆరోగ్య పరిస్థితి. రక్తం గడ్డకట్టడం లేదా రక్తప్రసరణలో లోపం వల్ల మెదడులోని కొంత భాగం తగినంత రక్తాన్ని పొందకపోవడంతో తీవ్రమైన నష్టం కలుగుతుంది. ఈ ప్రమాదకర పరిస్థితి గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, తక్షణ చికిత్స యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమే ప్రపంచ స్ట్రోక్ డే లక్ష్యం.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మెడినోవా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు స్ట్రోక్ క్లినిక్ నిర్వహణకు న్యూరో, కార్డియాలజీ మరియు వ్యాస్కులర్ వైద్య విభాగాలను కలిపి 24 గంటల వైద్యసేవలను అందిస్తున్నారు. నిపుణులైన న్యూరాలజిస్టులు అవసరమైన వారికి ఉచితంగా కన్సల్టేషన్ అందించడమే కాకుండా, అవసరమైన పరీక్షలను తగ్గింపు ధరలలో నిర్వహిస్తున్నారు.

. అంతేకాకుండా కరోటిడ్ డాప్లర్, 2డి ఎకో, యఫ్‌యల్‌పి వంటి పరీక్షలతో కూడిన ప్రత్యేక ప్యాకేజీలను ఈ వారంపాటు తగ్గింపు ధరలలో అందుబాటులోకి తెచ్చారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని హాస్పిటల్ యాజమాన్యం కోరింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. ఆదర్స్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్, "మేడ్చల్‌లో మొట్టమొదటి స్ట్రోక్ క్లినిక్ ప్రారంభించడం మా హాస్పిటల్‌కు గర్వకారణం. స్ట్రోక్ క్లినిక్ నిర్వహణకు కావాల్సిన న్యూరో, కార్డియాలజీ, వ్యాస్కులర్ వైద్య విభాగాలతో పాటు అత్యాధునిక MRI, CT స్కాన్, న్యూరో ICU, ఫిజియోథెరపీ వంటి సదుపాయాలు మెడినోవాలో ఉన్నాయి. తక్షణ థ్రాంబోలిసిస్ చికిత్స అందించే సామర్థ్యం కూడా మాకు ఉంది" అని తెలిపారు.

"ఇప్పటివరకు స్ట్రోక్ వచ్చిన రోగులు చికిత్స కోసం 25%-%30 కిలోమీటర్ల దూరంలోని నగర హాస్పిటల్స్‌కి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు మెడినోవా హాస్పిటల్‌లోనే ఈ సదుపాయాలు అందుబాటులో ఉండటంతో మేడ్చల్ పరిసర ప్రజలకు ఇంటి దగ్గరే అత్యాధునిక చికిత్స లభిస్తోంది" అని చెప్పారు.

వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా ఉచిత స్ట్రోక్ కన్సల్టేషన్ సదుపాయాన్ని అవసరమైన వారు వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు హాస్పిటల్‌ను సంప్రదించాలని మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

# విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 22): కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలో మెడికల్ కళాశాల, పాత కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దని, కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మోకాళ్లపై కూర్చొని విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దంటూ నినాదాలు చేశారు. మంజూరైన మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన జేఏసీ నాయకులు



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 22):
మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ గురుకులాలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు కోరారు. విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని, రోడ్డు విస్తరణలో ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని బుధవారం హైదరాబాద్‌లో పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఇందుకు స్పందించిన పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేసేలా సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడతానని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ కోట్రికె లక్ష్మినారాయణ గుప్త, కో కన్వీనర్‌లు జీ.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, పవన్‌కుమార్ లాహోటి, భీమరాజ్, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైనా విద్యను అందివ్వాలి మర్పల్లి ఎంఇఓ కే.అంజిలయ్య.



మర్పల్లి మేజర్‌న్యూస్ (అక్టోబర్ 22) విద్యార్థులకు నాణ్యమైనా విద్యను అందిఇ్వాలనీఅప్పుడే మనము విద్యార్థులకు కొంత న్యాయం చేసిన వారము అవుతామనీ మర్పల్లిఎంఇఓ కే అంజలయ్య అన్నారు.మర్పల్లి మండలంలోని సిరిపురం పాఠవాలను ఎంఇఓ అంజిలయ్య బుధవారము తనిఖి చేశారు టిఎల్‌ఎం ఉపయేగిస్తూ ,లెస్సన్‌ప్లాన్ ఉపయేగించాలనీ బేస్‌లైన్ ప్రశ్నలలు వేయానలని ఏఫ్-ఎ1 ఎప్‌ల -2రిజిష్టర్‌లు మెంటేన్ చేయాలనీ మదాహ్నా భోజన వవిరాలు రిజిష్టర్‌ను తనిఖి చేశారు, విద్యార్థుల చేత చదివంచి అకాడమిక్,భోదన అంశాలపై పలు వషయాలపై ఉపాద్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థులకు విద్యతో పాటు క్రమశీక్షణను నేర్పాలనీ క్రమ శీక్షణ లేని విద్యార్థులుమందుకు రారనీ వారు సూచించారు.సమాజాన్ని మంచి మార్గంలో పోవాలంటే ఓ ఉపాద్యాయుని వలలనే సాద్యమనీ,తల్లీ తండ్రుల పాత్రకన్న ఉపాద్యాయుని పాత్ర ప్రధానమెనదనీ ఆయన పేర్కోన్నారు.

